# వరమిచ్చిన వెలుగు

ఇచ్ఛాపురపు జగన్నాథరావు

కిటికీలోనించి చాలా దీక్షగా ఆకాశంలోకి చూస్తూ నిలబడింది గీత. వేలకొద్దీ ఉన్న వీథిదీపాలు లక్షల్లో ఉన్న నక్షత్రాలతో పోటీ పడుతున్నాయి. చంద్రోదయం అయిందో లేదో తెలీదు. తూర్పున ఉన్న మేడలమీదికి వస్తేతప్ప చంద్రుడు కనిపించడు. కాని, ఈ వైపునించి ఆకాశం కనిపిస్తుంది. ఈ మహాపట్నంలో అదే ఒక అదృష్టం. రెండే గదుల వాటా దొరికినా, గీతకి అంత బాధ అనిపించదు, ఈ చిన్న సౌకర్యంతో. కాని, సాయంత్రం అయి నక్షత్రాలు వచ్చేదాకా ఆ చిన్న ఇల్లూ, అతి పరిమితం అయిపోయిన ఆ గదుం పరిధీ, ఆమెని ఇప్పటికీ, ఉండీ ఉండీ ఇరుకులో పెట్టినట్టు బాధిస్తూనే ఉంటాయి. ఇక్కడికి వచ్చిన కొత్తలో—రెండేళ్ళవుతూంది పెళ్ళయి —మరీ కష్టంగా ఉండేది. తన జీవితం, చదువు, కాకినాడలోని అక్కడి పెద్ద ఇల్లు పదేపదే జ్ఞాపకం వచ్చి విలవిలలాడుతో ఉన్నట్టు అనిపించేది ఇక్కడి జీవితం. క్రమక్రమంగా సర్దుకోడం వచ్చింది, సాంసారిక జీవితంతోబాటు. కాని, పూర్తిగా ఈ వాతావరణంతో సంతృప్తిపడే శక్తి ఆమెకు కలగలేదు. విశాలంగా ఉన్న వీథులుకాని, పెద్దపెద్ద మైదానాలు కాని చూసినప్పుడల్లా ఆమెకు ఈ చిన్న గదులు ఒక్కసారి జ్ఞాపకంవచ్చి ఇరుకున పడే బాధపడేది. నక్షత్రాల్ని చూసినప్పుడల్లా ఆమెకు చిన్ననాటి కలలూ, ఆశలూ, ఇంకా కరిగిపోని ఆలోచనలూ జ్ఞప్తికివచ్చి, ఈ అనంత విశ్వంలో తన చిన్న బ్రతుకుమీద వ్యాఖ్యానంగా ఒక్క నిట్టూర్పు విడిచేది.

జెట్‌విమానం నక్షత్రాలతో పోటీపడుతూ క్రమంగా మీదికి వెడుతూంది. ఎర్రదీపాలు, పచ్చదీపం, లోపలి దీపాలు. . .

గీత మనస్సూ ఒక్కసారి మీదికి వెళ్ళిపోయింది. ఆ విమానంలో వాళ్ళందరూ ఎంత అదృష్టవంతులు! లండన్ ... న్యూయార్క్ ... ఎన్ని దేశాలు చూస్తారు!

అస్పష్టంగా వినిపిస్తూంది జెట్ ధ్వని. దీపాలు క్రమంగా మసకపడిపోతున్నాయి.

ఎవరో తారాజువ్వ వదిలారు దగ్గరలోనే.

ఒక్కసారి మీదికి మెరిసి, క్షణకాలంలో శిథిలమై కిందికి పడుతూన్న కాంతిశకలాల్లో అంతమైపోయింది తారాజువ్వ.

'నా జీవితంలాగే!' అనుకుంది గీత. ఎగసి ఎగసి లేచిన తన కలల్లాగే. చివరి కంతా ఇంతే! స్వప్నాల శిథిలాలు; ఆశల శ్మశానాలు. ... నిట్టూర్పుల చిరుగాలులు...

"కొత్తగా ఏమైనా ఉందా ఆకాశంలో?"

కష్టంగా దృష్టి లోపలికి తిప్పి కుర్చీలో కూర్చుని, "ఏమిటి అన్నారు?" అంది గీత.

శ్రీనివాస్ నవ్వి, "ఇరవై నిమిషాలనించి నీదృష్టి ఇక్కడ లేదు. అక్కడ ఏం ఉందని అడిగాను" అన్నాడు. అతని నవ్వులో జీవం లేదు. వెలవెలబోతూ మీదన వెలుగుతూన్న బల్బులాగ ఉంది.

"ఇక్కడ అరవై వోల్టుల బల్బు పెట్టుకోవాలి."

"ఎందుకని?"

"మరీ వీక్‌గా ఉంది."

మళ్ళీ నవ్వాడు శ్రీనివాస్. "నీ నక్షత్రాల వెలుతురుకన్న ఎక్కువే ఉంది. ఇందాకా వెళ్ళిన విమానం ఏమిటో తెలుసా?" అన్నాడు.

ఆమె తెలియదని తల ఊపింది.

"వి. సి. టెన్ . . . బోయింగ్‌కన్న పెద్దది. అద్భుతంగా ఉందిట! మొన్న ఛటర్జీ చెప్పాడు."

"అతని కెలాగ తెలుసు?"

"వెళ్ళి చూశాడు, ఎవర్నో పట్టుకుని పెర్మిట్ తెచ్చుకున్నాడు."

"మనమూ వెళ్ళాలి ఒక రోజు."

"పరీక్ష కైపోనీ. నాకు తీరుబాటు ఉండేదే శుక్రవారం. ఆ రోజూ తిరుగుతూ కూర్చుంటే ఎలాగని?"

ఆమె జవాబు ఇవ్వలేదు. లైబ్రరీనించి తెచ్చుకున్న పుస్తకంలో పేజీలుచూస్తూంది. కళ్ళు అలిసిపోయినట్టు అయి అక్షరాలు కనిపించడంలేదు సరిగా. పుస్తకం కిందని పడేసి రెండుచేతుల్లోనూ ముఖం పెట్టుకుని ఆలోచించసాగింది.

"అలాగ ఉన్నావేం?"

అర్థంకానట్టు చూసింది గీత. శ్రీనివాస్ చదువుకుంటూన్న అకౌంటెన్సీ పుస్తకంలోనించి దృష్టి మళ్ళించి అడిగాడు.

"ఎలాగ?"

"విచిత్రంగా . . . వెయ్యి బాధలు మనస్సులో దాచుకున్నట్టు."

"ఏమీలేదు."

"అది అబద్ధం. ఒంట్లో బాగాలేదా?"

త్వరగా గుండె కొట్టుకోసాగింది గీతకి. తనకి ఒంట్లో బాగాలేదు. మనస్సులో బాగాలేదు. నక్షత్రాలదాకా ఎగిరివెళ్ళి ఆ దివినించి మళ్ళీ ఈ భువికి వచ్చిన బాధతో తనకి శాంతి లేదు. మనస్సు ఆ ఆవేదనతో దహించుకుపోతూంది. కాని, అతనికి ఏమని చెప్పాలి? ఎలాగ చెప్పాలి?

"చెప్పు, గీతా!"

అతని గొంతుకలోకి మార్దవం వచ్చింది అలవాటు లేనిది—పెళ్ళయిన మొదటి రోజుల్లో ఆ జీర వచ్చేది అతని గొంతుకలోకి. బాధల మేఘాలను కళ్ళవెనక దాచుకుని నవ్వుతూ, "ఏమీలేదు . . . నాకూ సరిగ్గా కనిపించకపోవడంతప్ప పదండి, అన్నం తిందాం" అంది గీత లేస్తూ.

ఆమె వెళ్ళిన దారిలోకి చూస్తూన్న శ్రీనివాస్ ముఖంలోకి విచిత్రమైన రంగు వచ్చింది. కొద్ది నిమిషాలు నిశ్చేతనుడై మళ్ళీ పుస్తకంలోకి దృష్టి మరల్చాడు. ఆమె రొట్టెలు చేసేసరికి పది నిమిషాలు పడుతుంది . . . ఆ నిమిషాల్లో ఇంకొక ప్రాబ్లమ్ స్టడీ చెయ్యవచ్చును...

కాని, గీత ప్రవర్తన అతనికి అర్థం కాలేదు.

* * *

నాలుగు వారాల కిందట . . .

పుస్తకాలు మార్చుకోడానికని గీత పార్క్ స్ట్రీట్‌లో ఉన్న ఆక్స్‌ఫర్డ్ లైబ్రరీకి వెళ్ళింది. ఈ మహానగరంలో ఆమెకు చాలా ఓదార్పు ఇచ్చినది లైబ్రరీయే. ఆమె చాలా చదువుతుంది. ఇంత తీరికా ఏం చెయ్యడం? అన్ని పుస్తకాలు ఎవ్వరూ కొనలేరు. ప్రతీసారీ మూడు పుస్తకాలు తీసుకుని అవి నాలుగైదు రోజుల్లో చదివి ఇచ్చేసి మళ్ళీ కొత్తవి తెచ్చుకుంటుంది గీత. ఈమధ్య శ్రీనివాస్ కాస్ట్‌అకౌంటెన్సీ పరీక్షకోసం ఈవినింగ్ కాలేజీలో చేరాక తీరిక మరీ ఎక్కువైపోయింది. ఏదో ఒక కాలక్షేపం లేకపోతే ఈ ఒంటరితనం తనని మింగేస్తుందని ఆమెకు తెలుసు. అతని ఉద్యోగం అతన్ని ఉదయం ఎనిమిదినించి సాయంత్రం ఆరు దాకా తీసుకుంటుంది. రాత్రి తొమ్మిదికి కాలేజీ ముగుస్తుంది. ఈ తీరిక అంటే ఆమెకు హడలు! ఆ ప్రమాదంనించి తప్పించే రక్షణ ఈ పుస్తకాలు.

వేలకొద్దీ ఉన్న పుస్తకాల మధ్యనించి ఇవతలకి వచ్చి ట్రామ్‌స్టాప్‌దాకా నడిచింది గీత. అక్కడ నిలబడి ట్రామ్‌కోసం ఎదురుచూస్తూంటే తనవైపే చూస్తూ రోడ్డుకి అవతలపక్క నిలబడి కనిపించాడు ప్రకాశరావు.


క్షణకాలం ఆమె నిశ్చేతన అయిపోయింది.

చిన్నతనంలో తన వెయ్యి కలలకీ, లెక్కలేని చిరునవ్వులకీ కారణం ప్రకాశ్. అతను ఆ రోజుల్లో తన కళ్ళకి దైవంలాగ కనిపించేవాడు. ప్రతీ రోజూ కాలేజీ ఆవరణలో అడుగుపెడుతూనే అతనికోసం తన కళ్ళు వెతికేవి. ఏ మూలనో, చెట్టుకిందనో, వరండాలోనో స్నేహితులతో కబుర్లు చెబుతూ మధ్యలో నిలబడి తనని చూసి అతను చిరునవ్వు నవ్వేవాడు. ఆ రోజుకి అదే సూర్యోదయం. ఇంకేమీ ఆమెలో విషాదాన్నిగాని, చీకట్లనిగాని కలిగించలేకపోయేవి. ఎన్నోసార్లు అతను ఇంటికి వచ్చి కూర్చుని గంటల తరబడి మాట్లాడేవాడు. ఆ గంటలు క్షణాల్లాగ మాయమయిపోయేవి! ఆనాటి తన హృదయస్పందనం అతను.

ట్రాఫిక్ దట్టంగా ఉంది.

24 ట్రామ్ వచ్చి, క్షణం ఆగి వెళ్ళిపోయింది.

అతను కుడీఎడమా చూడకుండానే రోడ్డు దాటుకు వచ్చేస్తున్నాడు. చేతిలో తన బాగూ, పుస్తకాలూ అన్నీ మరిచిపోయి చేతులు చాచబోయింది గీత. చుట్టూ ఉన్న కోలాహలం ఆమెకి వినిపించడంలేదు. ఆ వందలాది మనుష్యులు ఆమెకు కనిపించలేదు. ఆ క్షణాల్లో, క్షణాల శకలాల్లో ఆమెకి లక్ష జ్ఞాపకాలు;



మళ్ళీ బాధిస్తున్న హృదయస్పందన—ఒక లోకం నించి మరో లోకానికి ప్రయాణం.

"గీతా! ... గీతా! ఎవరో అనుకున్నాను!"

ఆతను చేతులు ఊపుతూ ఏదో అంటున్నాడు. మధుర సంగీతపు నిశ్శబ్దంతప్ప ఆమె కేమీ వినిపించలేదు. అతని నవ్వుతూన్న కళ్ల చక్కటి కాంతితప్ప ఆమె కేమీ కనిపించలేదు.

"మాట్లాడవేం, గీతా? మరిచిపోయావా?"

లక్షల మైళ్లనించి ఇక్కడికి తిరిగివచ్చి, "లేదు ప్రకాశం ... ఆశ్చర్యపడుతున్నాను. నువ్వు ఇక్కడికి ఎలాగ వచ్చావు?" అంది గీత.

"టాక్సీలో."

"అదికాదు."

"కలకత్తా? . . . పోలీజీ. అన్నీ చెబుతాను కాని, నువ్వెక్కడ ఉంటున్నావు?"

"ఇక్కడే."

"ఉద్యోగం చేస్తున్నావా?"

"ఆఁ— మామూలుగా ఆడవాళ్ళు చేసే ఉద్యోగం!

(తరువాయి 38 వ పేజీలో)

# వరమిచ్చిన వేలుపు

(35 వ పేజీ తరువాయి)

గృహిణి!" ఎంత వెలితిగా అనిపించింది ఆ మాటలు!

"గాడ్! నిన్ను చూస్తే పెళ్లి అయినట్లే అనిపించలేదు, గీతా! అప్పటిలాగే ఉన్నావు. ఆ పుస్తకా లిలాగ ఇయ్యి" అంటూ ఆమె చేతిలో ఉన్న పుస్తకాలు తీసుకున్నాడు ప్రకాశం.

"ఎక్కడ ఉంటున్నావు, ప్రకాశం?"

"గ్రేట్ ఈస్టర్న్‌లో. నువ్వెక్కడికి వెడుతున్నావు?"

"ఇంటికి."

"ఎక్కడ?"

"భవానీపూర్‌లో."

ఏం చెయ్యాలో ఆమెకి తోచలేదు ఆ తరవాత. ఒక్కసారి తన పరిస్థితిలోని హాస్యపూరిత విషాదం ఆమె ఆలోచనల్ని ఆపేసింది. ఈ కలని తన నిజంలోకి ఎలాగ తీసికువెడుతుంది? తన బాధ్యత తనకి తెలుసును. తన ఇల్లు తననిపిలుస్తోంది. ఇంక ఇంటికి వెళ్లమని తన ధర్మం శాసిస్తోంది. కాని, ఒక్కసారి అయినా గడిచిపోయిన ఆ మధురక్షణాల కలల్లోకి నిజంగా జారాలని మనస్సు తనని బ్రతిమాలుతూంది. అతని సాన్నిధ్యం ఆమెకి రెండేళ్లనించి లేని ఆనందం కలగ జేస్తోంది. అతనిచిరునవ్వు — ఎంత బాగా నవ్వగలడు ప్రకాశం! మనసులోని బూజుల్ని దులిపి మళ్లీ ఏవో పాతరోజుల అందాలని బయటికి తెస్తోంది.

"పద, నా హోటలుకి వెడదాం."

"వద్దు ప్రకాశం, టైము లేదు."

" 'ఆయన' నీకోసం చూస్తూ ఉంటాడా?"

ఏమనాలో తోచక "ఇంటికి వెళ్లాలి" అందిగీత.

"దిగబెట్టేదా?"

"వద్దు."

"పోనీ, కాస్సేపు కూర్చుందాం ఎక్కడేనా. నిన్ను చూసిన ఆనందం నిజంలాగ లేనేలేదు! అంత నిజం కలగా చెయ్యకు!" అన్నాడు ప్రకాశం.

"ఎక్కడికి?"

"విక్టోరియా మెమోరియల్‌దాకా వెడదాం. పదినిమిషాలు నీతో మాట్లాడనీ!"

అతని మాటలకు ఆమె కరిగిపోయింది. టాక్సీలో విక్టోరియా మెమోరియల్‌కి వెళ్లి అక్కడ పరస్పరపక్కన కూర్చున్నారు. అప్పుడప్పుడు అతని స్పర్శలు ఆమెకు విపరీతమైన భావోద్రేకాలు కలగజేశాయి. కాని, అతను కావాలని ఆమెను తాకినట్టు అనిపించలేదు గీతకి.

గంటసేపు కూర్చుని ఎన్నో మాట్లాడుకున్నారు ఇద్దరూ. ఆమె తప్పదని లేచాక, "రేపు నాలుగు గంటలకి ఇక్కడే ఉంటాను, గీతా!" అన్నాడు ప్రకాశం.

ఆమె వారించబోయింది. కాని . . . కాని . . . ఆ మరునాడు గడియారం నడవడమేలేదనిపించింది ఆమెకి.

• • •

ఇదంతా ఏమని చెబుతుంది శ్రీనివాస్‌కి?

అతను రొట్టెలుతింటూ తింటూ మధ్యలో ఆగి, "నువ్వు సరిగ్గా భోజనం చెయ్యడం లేదు!" అన్నాడు.

అదీ నిజమే. ఆమె ఈ మధ్య సరిగా భోజనం చెయ్యలేకపోతూంది. . . . . అతనితో కూర్చున్న గంటా ఏ ఆకాశాలలోనో గడిచిపోయేది. మిగిలిన రోజంతా ఆ నిమిషాల జ్ఞాపకాలు తనని సతమతం చేస్తున్నాయి. ఇటు తన బాధ్యతలు, అటు తనని ఎత్తివేసే అనుభవాలు—శాంతి లేకుండాచేసే ఆలోచనలు. అన్నం ఏం సయిస్తుంది?. . . అదికాక, సాయంత్రం అక్కడ ఏవేవో తింది, ఐస్‌క్రీమ్‌తో.

"ఈవేళ ఆకలిగా లేదు" అంది, చివరికి గీత.

"చాలా రోజులనించి నీకు ఆకలిగా లేదు" అన్నాడు శ్రీనివాస్. "డాక్టర్ దగ్గిరికి వెళ్లకూడదూ?"

"వెడతాను."

అతను నిశ్శబ్దంగా భోజనం ముగించి వెళ్లిపోయాడు. హఠాత్తుగా గీతకు అతను రెండు మూడు రోజుల నించి నిశ్శబ్దంగా భోజనం చెయ్యడం జ్ఞాపకం వచ్చింది. అది అతనికి అలవాటు లేనిపని — ఎన్నో కబుర్లు చెబుతూఉండేవాడు. ఆమె కొంచెం భయంగా, 'అతనికి అనుమానంగా ఉందా?' అనుకుంది. ఆ ఆలోచనవెనక ఎన్నోభయాలు. . . . . . . 'అతనికి కోపంవస్తే? అంతా తెలిస్తే?'

ఈ సాయంత్రం. . . ప్రకాశం మరీ బలవంతం చేశాడు హోటలుకి రమ్మని. ఈ మధ్య అతను ఆ విషయంలో మరీ మరీ బలవంతం చేస్తున్నాడు. కాని, అతనికి బాధ కలిగించకుండా ఆమె అతన్ని వారిస్తూ, తన అంతరాత్మకు ఉపశమనం కలగజేసే కనీసపుదూరం అతనికీ తనకీ మధ్య ఉంచుతూ వచ్చింది కష్టంతో.

ఇవేళ అదీ కష్టం అయిపోయింది — అతన్ని దూరంగా ఉంచడం. సముద్రతరంగాల్లాగ అతని మాటలు తనని కలల్లో, వాగ్దానాల్లో, నిట్టూర్పుల్లో ముంచెత్తాయి. క్రమంగా అతని కంఠస్వరంలో ఉద్రేకపూరితమైన బాధ కనిపించింది. ముందర గీత గర్వపడింది, ఇన్నాళ్ళ అతను తనని మనస్సులో దాచుకున్నందుకు. కాని, ఆ ఉద్రేకానికి ఆమెకు భయం వేసింది. అదృశ్యమైన ఏదో హద్దు దగ్గిరికి తాను వచ్చేసిందని ఆమెకు తెలుసును. ఆ హద్దు దాటమని ప్రకాశం తనని ప్రోత్సహిస్తున్నాడు. కాని. . . .

అతనికి చివరికి కోపం వచ్చింది. తన మనస్సు తహతహలాడింది. . .కొంచెం ఎర్రబడ్డకళ్లతో, 'ఏదో ఒకటి నిర్ణయించుకో గీతా! రేపు ఇక్కడే నిర్ధారణగా చెప్పు. . . నా మీద నీకు నమ్మకం ఉందోలేదో. ఈ త్రిశంకుస్వర్గంలో నెలల తరబడి గడపలేను' అన్నాడు. అతనూ చాలా బాధపడుతున్నాడని తెలుసును. కాని, వెంటనే ఆమెకు భయం వేసింది. తొందరగా ఇంటికి వచ్చేసింది.

ఆ వెంటనే, మరొక నిమిషంలోనే శ్రీనివాస్ ఇంటికి వచ్చేశాడు. ఆ మాట అప్పుడు గమనించలేదు గీత. ఇప్పుడు జ్ఞాపకం వచ్చిఉలిక్కిపడింది. సాయంత్రం నించీ అతను మామూలుగా లేడు.

తనని వెంటాడాడా?

పెళ్లి అయిన కొద్ది రోజుల తరవాత గీతకి బాగా జ్ఞాపకం — ఒక సంఘటన జరిగింది. ఆమే అతనూ కలకత్తా వస్తున్నారు. సెకండ్ క్లాసులో కూర్చున్నారు. కొంచెం రద్దీగానే ఉంది. గీత వెయ్యి ఆలోచనల్లో మునిగిపోయి, కిటికీలోనించి బయటికి చూస్తూ కూర్చుంది చాలా సేపు.

తరవాత ఇటుతిరిగి, ఎదురుగా కూర్చున్న యువకుడు తనని తీక్షణంగా గమనించడం చూసింది. అతన్ని ఎక్కడో చూసిన జ్ఞాపకం — ప్రయత్నించినా

వాత్సల్యము

ఫోటో—ఎమ్. ఎ. అజీజ్ (హైదరాబాదు-20)



తనకు జ్ఞాపకం రాలేదు. నాలుగైదు సార్లు అతను చిరునవ్వాడు. ఆమె గంభీరంగా కూర్చోలేకపోయింది. ఆ చిరునవ్వులో ఏదో విచిత్రాకర్షణ, స్వంత తమ్ముడిమల్లే ఆప్యాయత కనిపించేలాగ.

పది, పదిహేను నిముషాల తరవాత ఎందుకో శ్రీనివాస్‌వైపు చూసింది గీత. అతని ముఖం నల్లగా అయిపోయింది. చేరికో ఉన్నపేపరు మీదనించి అతనా యువకుడివైపు చాలా నిశితంగా చూస్తున్నాడు.

వెంటనే ఆమెకు అర్థం అయింది — శ్రీనివాస్ స్వభావంలో ముఖ్యమైన ఓ విషయం. అతనికి ఇలాటి పరిస్థితులు అర్థంకావు! త్వరగా అపార్థం చేసుకునే మనిషి. . .

శ్రీనివాస్ వాల్తేరులో ఫస్ట్‌క్లాస్‌లోకి మార్చాడు టిక్కెట్లు. అప్రయత్నంగ, "ఎందుకనవసరంగా ఖర్చు?" అంది తాను.

"చాలా అవసరమైన ఖర్చు ఇది" అన్నాడు శ్రీనివాస్ కొంచెం చిరాకుగా. అతని స్వభావంలోని ఈర్ష్య ఆమెకి పూర్తిగా తెలిసివచ్చింది.

ఆ తరవాతా చిన్న చిన్న విషయాల్లో ఈ విషయం పూర్తిగా వెల్లడి అయింది. గీతకి అవన్నీ జ్ఞాపకం వచ్చి చెమటపోసింది. . . శ్రీనివాస్‌కి తెలుసా?. . . అతను అనుమానంతో తనని వెంటాడాడా? అతను భావాలను దాచుకోలేని మనిషి. అతని ముఖంచూస్తే ఆమెకు ఇంక సందేహం తక్కువైంది. అవును. . . అతనికి విషయం తెలిసినా తెలియకపోయినా, తప్పకుండా అనుమానం ఉంది, కనీసం.

వంటింటిలో పని ముగించి నెమ్మదిగా ఇవతలికి వచ్చింది గీత. అతను కుర్చీలో కూర్చుని ఏదో ఆలోచిస్తున్నాడు — ఇదీ ఆశ్చర్యమే. ఈ రోజుల్లో అతను నిమిషం కూడా వృథాచెయ్యడంలేదు చదువులో.

గీత పుస్తకం తీసుకుని టేబిల్‌కి అవతల కూర్చుంది.

హఠాత్తుగా, "ఈసారి పుస్తకాలు చదవడంలో చాలా రోజులు పడుతూందా?" అన్నాడు శ్రీనివాస్.

గుండె ఝల్లుమంది గీతకి. ఈ మధ్య నిజంగానే పుస్తకాలు మార్చడానికి వెళ్లలేదు. కాని, అతనా విషయం గమనించడం. . . . ఎక్కడో ఉరుమురాగ వినిపించింది గీతకి.

ప్రయత్నించి, "అవును. . . ఈమధ్య చదవడం లేదు" అంది గీత.

"అవును — ఈ మధ్య . . ." అని, తన పుస్తకంలో నిమగ్నుడైపోయాడు శ్రీనివాస్.

ఇంక గీతకు సందేహంకూడా మిగలలేదు. అతను అనుమాన పడుతున్నాడు . . . ఆ ముఖంలో, ఆ గొంతుకలో, అనుమానం స్పష్టంగా తెలుస్తూంది. ఏం చెయ్యాలి? అతన్ని నిలవదీసి అడిగే ధైర్యం లేదు. ఈ విషయంలో నిజం తనని వెక్కిరిస్తూంది. అతనితో పోట్లాడి తెగతెంపులు చేసుకొనే ఉద్దేశం కూడాలేదు. అతనంటే అభిమానం చచ్చిపోలేదు... అతనిమీద తనకి ద్వేషంలేదు—కొంచెం భయం మాత్రం ఉంది.

ప్రకాశానికి ఏం కావాలి?

తనకు తెలుసును. ఈ రోజులన్నీ తాను ఆ ప్రశ్నకు సమాధానం వినిపించకుండా అంతరంగానికి చెవులు మూసింది. ఈ గాఢనిశ్శబ్దంలో, తమ మనస్సుల తుఫానుల్లో, ఆలోచనల ఉరుముల్లో, ఆ జవాబు తనకి పదేపదే వినిపిస్తూంది.

అతనికి కావలసింది ఇచ్చే ఉద్దేశంలేదు తనకి. ఈ చిన్న ఇంటి ప్రపంచాన్ని ఛిన్నంచేసే శీలంకాదు తనది. ప్రకాశం తన కలలలో వచ్చిన నిజం. . . ఎదురుగా ఉన్న శ్రీనివాస్ తన నిజంలోని ఒక పీడకల...

చాలాసేపు కూర్చుని ఆలోచించి ఆలోచించి అలిసిపోయి వెళ్లిపడుకుంది గీత. ఈ పరిస్థితిని వెనువెంటనే అంతం చెయ్యాలి . . . తన నిస్సహాయతలో దైవం తప్ప ఇంకెవరూ సహాయం చెయ్యలేరు.

మరునాడు ప్రకాశానికి గుడ్‌బై చెప్పాలి. . . అదే చిట్టచివరి అధ్యాయం ఈ చిన్నకథలో. అతనిచ్చిన ఉపశమనానికి తానిచ్చే ప్రతిఫలం ఆ చివరి మాట రేపటిది మాత్రమే.

అర్ధరాత్రి దాటింది. ఆమెకు నిద్రపట్టబోతూంటే చిన్నభయం వేసింది . . . అతను రేపు తనని వెంటాడితే?

ఛా! అంతగా అతనికి అనుమానం లేదు. తనవన్నీ పిడల్ని చూసిన భయాలు . . . కాని, రేపు ఈ కథ

(తరువాయి 42 వ పేజీలో)



# రమోనా

నేనాటికి జనసంఖ్యతో పెల్లుబికిపోతున్న దక్షిణ కాలిఫోర్నియా ఎన్నో ఆకర్షణలకు నిలయం. డిస్నీ లాండ్, హాలీవుడ్, పాసడీనా రోస్‌పరేడ్, సాన్‌డియాగో జంతుప్రదర్శనశాల, పామ్‌స్ప్రింగ్స్ ట్రాము; వీటికోవ లోనికి చెందినదే హెమెట్‌లోని రమోనా నాటికరంగం.

సాన్ హోసింటో పర్వత పాదంవద్ద ఉన్న ఒక ఆరుబయట నాటక రంగం రమోనాబౌల్. కొండలమధ్య ప్రకృతిసిద్ధంగా ఏర్పడిన ఈ నాటిక రంగం కొన్నివేల చదరపు గజాల వైశాల్యంలో ఉన్నప్పటికీ అందులో ధ్వనులు చక్కగా వినిపిస్తాయి. ఎదురు కొండవాలుపై కూర్చున్న ప్రేక్షకులకు ప్రతి దృశ్యమూ కనిపిస్తుంది. మైక్, దీపాలు మొదలైన కృత్రిమ సాధనల అవసరం లేదు. నాటకం మధ్యాహ్నం మొదలై చీకటిపడేలోగా ముగుస్తుంది.

స్వర్గీయ గార్నెట్ హోమ్స్ రచించిన ఈ నాటకం చుట్టుపక్కల జరిగిన జీవితాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ ప్రాంతాలకు వచ్చిన క్రైస్తవ మిషనరీలు, ఎర్ర ఇండియనులు, అప్పుడే వచ్చి స్థిరపడుతున్న అమెరికనుల దురంతాలు మొదలైనవాటిని ఈ గాథ తెలుపుతుంది. ఒళ్లు గగుర్పొడిచే గుర్రపు సవారీలు, తుపాకి కాల్పులు, నిజ పరిసరాల్లో జరిగే సంఘటనలు ప్రేక్షకుణ్ణి ఆ నాటకంలో ఒక పాత్రగా మారుస్తాయి. నాటకం చూస్తున్నానన్న విషయం మరిపిస్తాయి.

సాన్‌హోసింటో, హెమెట పట్నాల పౌరులు లాభ రహిత సంస్థగా ఏర్పడి 39 సంవత్సరాలుగా దీనిని నిర్వహిస్తున్నారు. ప్రతి సంవత్సరమూ సుమారు ఆరు సార్లు దీనిని ప్రదర్శిస్తారు.

తెలంగాణాలో ఎన్నో కొండలు ఉన్నాయి. పరిశీలిస్తే కొన్ని స్థలాలు రమోనాబౌల్ వంటి సహజమైన ఆరుబయట నాటక రంగాలుగా ఉపయోగించవచ్చు. బాల నాగమ్మ వంటి స్థానిక గాథలు ఉన్నాయి. ఈ ప్రతిపాదనను ఆంధ్రప్రదేశ్‌లోని ఔత్సాహిక నాటక సంస్థలు పరిశీలించవలసినదిగా కోరుచున్నాను. అది నాటక రంగానికి చేసే సేవే కాకుండా ఆ కృషివే దేశమంతటి నుంచి యాత్రికులను ఆకర్షించవచ్చు.

—— ఆకుల రామేశ్వర్

ఉద్ధరించు తల్లీ శాంతి మమ్మల్ని :
రొంపినుంచి రొచ్చునుంచి సమర బీభత్సం నుంచి
పాప పంకిలం నుంచి రక్తారుణ మహార్ణవం నుంచి
భ్రాతృహత్యల నుంచి శిశు దహనాల నుంచి
దుఃఖాల నుంచి ఆక్రోశాలావేశాల నుంచి
ఉద్ధరించు తల్లీ శాంతి మమ్మల్ని.

ఉద్ధరించు తల్లీ శాంతి మమ్మల్ని .
విసుగులం శుష్కులం అమాయకులం
హాలాహలంతో హాహాకారాలు కల్పించవొద్దు
దురహంకారుల కోలాహలాలు వినిపించవొద్దు
పరంగాపు రాక్షసుల మాయా నాగురలు ప్రయోగించవొద్దు
చిప్పైనా చాలు మా బ్రతుకు పులుసు ముద్ద
యుద్ధాల ఊర్పుల తొందరలతో పంచారించవొద్దు
ఒద్దు తల్లీ హంతకులను హద్దు మీరించవొద్దు
ఉద్ధరించు తల్లీ శాంతి మమ్మల్ని.

ఉద్ధరించు తల్లీ శాంతి మమ్మల్ని :
రెక్కలు తెగిన పిట్టలం తడబడుతున్నాయి కాళ్ళు
ఎంత ప్రయాణించినా దూరమవుతూనేవుంది గమ్యం
రాబందులు గ్రద్దలు డేగలు కాకులు తంతున్నాయి తలల్ని

# అనల

అరమగ్గిన ద్రాక్షపళ్ళవలె మెరిసే మానేత్రగోళాలపై
శగలు యాగలు — అబ్బా ముసరుతున్నాయి యీగలు.
దురాశల బొద్దింకలు తినేస్తున్నాయి మా గుండెలు
ఉద్ధరించు తల్లీ శాంతి మమ్మల్ని.

ఉద్ధరించు తల్లీ శాంతి మమ్మల్ని :
గ్రామాల విద్యుదీకరణతో భయపడిన చీకటి
చెల్లాచెదరై నరహృదయాలలో దాగొని
శేవిటి చేస్తోంది సవాపుగా! ధనాన్ని ధనం
పెండ్లి చేసుకొని కంటోంది భూతాల్ని! దానం
చేస్తోంది మమకారాల్ని, కారుణ్యాల్ని, మానవత్వాన్ని.
వియ్యాలలో కయ్యాలలో దెయ్యాల కందిస్తోం
దగ్ర తాంబూలం . . సాగుతోంది సైతానుల పౌరోహిత్యం
ఉద్ధరించు తల్లీ శాంతి మమ్మల్ని.

అంతం చెయ్యాలి, అనినిర్ధరించుకుంది గీత. తరవాత ఆమెకు నిద్రపట్టేసింది.

• • •

గడియారంలో నాలుగు గంటలకి దగ్గిర అవుతూన్న కొద్దీ గీతకు ఆత్రత ఎక్కువ అవుతూంది. ఉదయం శ్రీనివాస్ మామూలు మనిషిలాగ కనిపించాడు—నిన్నటి భయాలన్నీ తన ఆలోచనసృష్టి అని నమ్మకం పుట్టింది గీతకి. వెడుతూ వెడుతూ స్వచ్ఛమైన చిరునవ్వు విసిరి మరీ వెళ్ళాడు శ్రీనివాస్. ఆమెలో మిగిలిపోయిన కొంచెం ఆత్రతా ఆ చిరునవ్వుతోపాటు పటాపంచలై


కేశవర్ధిని
షాంపూ
(రోజ్ మరియు శాండల్)
మీ కేశములను
పరిశుభ్రంగా,
పరిమళంగా
ఉంచుతుంది.

తయారు చేయువారు :
కేశవర్ధిని ప్రాడక్ట్స్,
మద్రాసు – 14.
GP3


## వరమిచ్చిన వెలుపు

(39 వ పేజీ తరువాయి)

పోయింది. సాయంత్రం ప్రకాశాన్ని తప్పకకలుసుకోవాలనే నిర్ణయం దీనితో బలపడిపోయింది. కాని, ఆ రోజాతో అతనికి స్వస్తిచెప్పాలనే నిర్ణయానికి కొంచెం బలం తగ్గింది.

ఇంకా నాలుగు కాకుండానే ఇంటికి తాళంవేసి, మెట్లన్నీ దిగి కిందికి వచ్చింది గీత. హరీష్‌ముఖర్జీ రోడ్డుకి వచ్చేదాకా ఆమె అడుగులు తడబడలేదు. కాని, ఆ రోడ్డుకి రాగానే ఆమె తొలగించుకొన్న భయాలన్నీ చిందరవందరగా మళ్లీ ఆమెని చుట్టుముట్టాయి. ఆత్రంగా నాలుగు దిక్కులూ చూసి, త్వరత్వరగా నడవసాగింది గీత. ఒకవేపు ప్రకాశాన్ని చూడాలనే తొందర; మరొకవేపు అతనితో ఈ రోజా తెగతెంపులు చెయ్యాలనే బాధ; మధ్యన ఎక్కడినించో శ్రీనివాస్ తనని కనిపెట్టి చూస్తున్నాడనే భయం. . . అడుగడుక్కీ ఆమె అలిసిపోసాగింది; అడుగడుక్కీ ఆమె ధైర్యం కరిగిపోయి, భయం చిక్కబడుతూంది. రెండు మూడు సార్లు ఆమె చుట్టూ చూసింది; శ్రీనివాస్ కనబడలేదు. కాని, అతనెక్కడినించో తనని చూస్తున్నాడనే నమ్మకం క్రమంగా ఆమెలో బలపడసాగింది.

ఎల్గిన్‌రోడ్‌క్రాసింగ్ దగ్గిరికి వచ్చేసరికి ఆమె అడుగు ముందరికి పడలేదు. భయం ఎక్కువై పోయింది; అతను తన వెనక ఎక్కడో దాగిఉన్నాడని పూర్తిగా నమ్మింది గీత.

ఒక్కసారి ఆమె నీరసించిపోయింది. భయంగా అటూ ఇటూ చూసింది.

ఎల్గిన్‌రోడ్‌లోని చిన్న దేవాలయం కనిపించింది. 'భగవాన్! నువ్వే రక్షించాలి!' అనుకుంది గీత. ఎల్గిన్‌రోడ్‌లోకి నడిచి, కొంచెం పువ్వులు కొని

# కైశటం

ఉద్ధరించు తల్లీ శాంతీ మమ్మల్ని:
అశాంతి అకాశం నలుమూలలా క్రిక్కిరిసిన
తుఫానుమేఘాలు వస్తున్నాయి కుట్రలు
కాలం కసాయివాడి కత్తి పదునుగా
తరుగుతోందమాయకపు మేకల పీకలు.
పొంగి పొరలుతూన్న నరరక్తం మేదినీ హృదయాన్ని
పీమాతిక్రమణం చేస్తోంది సర్వత్రా! నిజం మాతా
మేము సగర్వంగా కీర్తించుతూన్న యీ నాగరికత
మాకు నగం ఘోర శాపం : నగమే వరప్రసాదం.
ఉద్ధరించు తల్లీ శాంతీ మమ్మల్ని.

ఉద్ధరించు తల్లీ శాంతీ మమ్మల్ని
నేల తల్లి వక్షంపై చెవి పెట్టుకువింటే
ఎడతెరిపి లేకుండా వినిపిస్తున్నా యాక్రందన
హాహారవా లార్తఘోషలు! వికాళస్వాల గుసగుసలు!
ప్రకంపిస్తున్నాయి చర్మం క్రింది యెముకలు
పురాస్మృతుల బీభత్సదృశ్యాల నకళ్ళు.
గుండె వెనకాల దాగి భయపెడుతోంది మృత్యువు
వికటాట్టహాసాలు ప్రసరిస్తోంది మానవతకు శత్రువు.
అనిలం కుసుమపేశల సుగంధాలనుకాక
అనల విస్ఫులింగాల దుర్వార్తలను మోసుకొస్తోంది;
ఉద్ధరించు తల్లీ శాంతీ మమ్మల్ని.

ఉద్ధరించు తల్లీ శాంతీ మమ్మల్ని :
శాపగ్రస్తుల్ని పీడితుల్ని బాధితుల్ని
సౌత్రుమలినుల్ని సర్వస్వం కోల్పోయిన వాళ్ళని.
మంచికి మానవతకు నీకు
అనల కిరీటం తొడిగాడు నరుడు
వాడు దానవుడికీ వానరుడికీ వారసుడు
దుశ్చింతకీ దుర్మార్గానికీ కారకుడు
అధికార రుధిరపాన మత్తుడై ధ్వనిస్తున్నాడు
అమంగళాన్ని; దౌర్జన్యాన్ని అతకరించి
రక్షించు సౌజన్యాన్ని మమతల్ని కవితల్ని
ఉద్ధరించు తల్లీ శాంతీ మమ్మల్ని.

— సోమసుందర్

---

దేవాలయంలోకి వెళ్లింది గీత. అక్కడ పూజారితప్ప ఇంకెవ్వరు లేరు. రోడ్డుమీద వందలాది ప్రజా, కార్లూ ఉన్నా, అదేమీ ఈ చిన్న ప్రశాంతత భంగపరచడంలేదు.

పువ్వులూ, కొంచెం చిల్లరా పూజారికి ఇచ్చి అక్కడే కూర్చుంది గీత చాలాసేపు. ఎన్ని లోకాల్లోనో తిరిగి తిరిగి వచ్చి గడియారం చూసుకుంది. అయిదున్నర దాటిపోయింది!

ప్రకాశం ఈసరికి చాలాదూరం వెళ్లిపోయి ఉంటాడు.

నెమ్మదిగా లేచి బరువుగా ఇంటికి చేరుకుంది గీత. 'తన చిన్న ప్రపంచం . . .' అనుకుంది మెట్లెక్కుతూ. తలుపుతీసి లోపలికి వెళ్ళేసరికి ఆమెకు ఈ కథ ముగిసినవిషయం పూర్తిగా అవగతం అయింది.

నీరసంగా మంచంమీద పడుకుంది. ఎప్పుడో నిద్ర పట్టేసింది.

ఎవరో మెల్లిగా తట్టి లేపారు.

కళ్ళు నులుముకుంటూ లేచి కూర్చుంది గీత.

దీపంవేసి, శ్రీనివాస్ ఆమె పక్కన కూర్చున్నాడు. ఆమెని మృదువుగా చేతుల్లోకి తీసుకుని, "ఒంట్లో ఎలాగ ఉంది?" అన్నాడు.

"బాగానే ఉంది. . ." అంది గీత.

అతనేదో చెప్పబోయి, ఆగిపోయాడు. అతను చేస్తూన్న ప్రయత్నం ఆమెకు తెలుసును; కాని, అదేమిటో ఆమెకి తెలీలేదు.

కొద్ది నిమిషాల తరవాత అతను లేచి, "లేచి స్నానం చెయ్యి. . . . నేను పది నిమిషాల్లో వస్తాను" అన్నాడు.

"ఎక్కడికి?" అంది గీత.

సిగ్గుపడుతూన్నట్టు చిరునవ్వాడు శ్రీనివాస్. "జమాబజార్‌లో ఇందాకా మంచి పువ్వులు చూశాను. . . అదీకాక, అరవై వోల్టుల బల్బు ఒకటి కావాలి" అని, అతను త్వరగా బయటికి వెళ్లిపోయాడు.

'విచిత్రంగా ఉంది!' అనుకుంది గీత.

కిటికీలోనించి నక్షత్రాలు కనిపిస్తున్నాయి. టేబిల్ మీద అతని అకౌంటెన్సీ పుస్తకం సగం తెరిచి ఉంది.

తువ్వాలు తీసుకుని స్నానం చెయ్యడానికి నడిచింది గీత. అద్దంలో చూసుకుంటే ముఖం అంతా చెమట పోసి అసహ్యంగా కనిపించింది; కాని, దేవాలయంలో అర్చకుడు తన నుదుట పెట్టిన సిందూరపుబొట్టు మాత్రం అగ్నికలంలాగ కనిపిస్తోంది ఆమె కళ్లకి! ★


KSG 11.TL

## క్రుశ్చేన్
## మీ వయస్సు యేమైనా మిమ్మల్ని పసివారుగా వుంచుతుంది

ప్రతిరోజు క్రుశ్చేన్‌ను వాడి మీ యౌవనపు పటిమను కాపాడుకోండి. క్రుశ్చేన్‌లో ఆరు అత్యావశ్యకమైన ఖనిజ లవణములు సరైన పాళ్ళలో కలిసి యుండుట వలన అది మలబద్ధము, కీళ్ళనొప్పులు, కాలేయము మరియు మూత్రపిండములకు సంబంధించిన వ్యాధులు, వాత రోగము, నడుము నొప్పులు—వీటినన్నిటిని రాకుండా చేయును.

క్రుశ్చేన్ యీ విధంగా మిమ్మల్ని పసివారుగా వుంచుతుంది: * మూత్రపిండములను కడుగుతుంది * కాలేయమును చురుకుపరుస్తుంది * రక్తము శుభ్రపడుటకు సహాయపడుతుంది * జీర్ణశక్తిని వృద్ధిచేస్తుంది * ఆకలిని వృద్ధిచేస్తుంది * కీళ్లలో నొప్పుల నుంచి ఉపశమనము కలిగిస్తుంది.




సులభమార్గములో యౌవనవంతులుగా వుండండి — ప్రతిరోజు ఒక చెంచాడు **క్రుశ్చేన్**ను వాడండి.

నికోలస్ Ⓝ ఉత్పత్తి